740) ముఖారి

ప|| ఇందుమీద సతిభావ మెట్లౌనో యేమౌనో | విందుగా జెలువునికి విన్నవించరే ||

చ|| కోవిలకూతకుగానే గుండె జల్లురని చెలి | పూవక పూచిన యట్టు పులకించె |

****************************************************************************************



****************************************************************************************

మావినుండి యంతలోనే మదన భూతముసోకె | పోవులైన పుష్పాడినే పోయరే బడిమి ||

చ|| కోమలి చందురుడనే కొరవిదయ్యము జూచి | దీమన మింతయు మాని దిగులందెను |
తేమలైన వెన్నెలల దిమ్ముపట్టి నిలువున | మైమఱచె గప్పురాన మంత్రించరే ||

చ|| ఇంతలో శ్రీవేంకటేశుడిందుకు విచ్చేయగాను | చింతదీర మేనెల్ల జెమరించెను |
వింతలైన రతులలో విరహపు సోకు వాసె | కంతు చిగురాకు రక్షగట్టరే యంగనకు ||